జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
కామారెడ్డి
మంగళవారం 21 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

**- ఎమ్మార్వో రహీముద్దీన్**



**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి** తాడ్వాయి ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు గ్రామసభలు ఉంటాయని తాడ్వాయి తాసిల్దార్ రహీముద్దీన్ తెలిపారు. గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ,లబ్ధిదారుల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తారని తెలిపారు. లబ్ధిదారు లు కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్ ఫోన్ నెంబర్ తెల్ల పేపర్ పై రాసి ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చివరి తేదీ అంటూ ఏమీ లేదని , సంక్షేమ పథకాలను ఎవరైనా పేరు రాకపోతే అర్హులై ఉన్నవారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని ఆందోళన చెందవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాల నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాజిద్ ఆలీ ఎమ్మార్వో రహీముద్దీన్, ఏపీవో సవిత, మండల అధికారులు ,కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు
# గ్రామ సభల ఆమోదం పొందాలి




**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**రామారెడ్డి జనవరి 20 (ప్రజా జ్యోతి)** ఈ నెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు), ఇందిరమ్మ ఇండ్ల జాబితాల పై జరిగే గ్రామ, వార్డు సభలకు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల ఆమోదం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 535గ్రామసభలు, 80మున్సిపల్ వార్డు సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ముసాయిదా జాబితాలను ఆయా సభల్లో వివరించి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. పథకాలకు సంబంధించిన అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ, వార్డు సమావేశాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పుల పై వచ్చిన వాటి పై చర్చించాలని సూచించారు. ప్రతీ పథకానికి సంబంధించి ఒక రిజిస్టర్ ఏర్పాటుచేసి నమోదు చేయాలని అన్నారు. గ్రామ, వార్డు సమావేశాల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తు లను స్వీకరించి ఆ తదుపరి విచారణ చేయడం జరుగుతుందని దరఖాస్తు దారులకు తెలియజేయాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని వివరంగా తెలియజేయాలని అన్నారు. పై నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ఆయా మండల అధికారులకు పంపడం జరిగిందని, వాటిని డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, ఆంగన్ వాడీ లను నియమించుకొని సహాయకులుగా విధులు అప్పగించాలని తెలిపారు.గ్రామ సభల అనంతరం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ప్రకటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యాన వనక్షేత్రంలో అగ్ని ప్రమాదం...



## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

వివరాలు 3లో..



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం సంగోజివాడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఇప్పటి వరకు చాలామంది నిరుపేదలకు, అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇవ్వడం జరిగిందని మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలియచేశారు. ఆనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు లింగం , యూత్ అధ్యక్షులు ప్రశాంత్, సీనియర్ నాయకులు బాలగౌడ్, ఆసిఫ్ , రఫీ, రంరావు , భూమయ్య, సాయిలు, రాజు, లింగం, గణేష్, రాజులు, ఫారూక్, కమలాకర్ రావు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజు రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక పాఠకుల మనలను పొందిందని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాయగలిగే ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, కంది విట్టల్, గనిశ్యం కిషన్ రావు, మ్యడం బాలయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు సొంటికీ భీమయ్య, సంతోష్ రెడ్డి, పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న బాలుడు

**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన అంబీర్ ఇందిరా బాయ్ శ్రీహరి రావు, మనుమడు విన్ను అనే కుర్రాడు, తాత నానమ్మ వారి జ్ఞాపకార్థంగా, (దేమే కళాన్ ) గ్రామానికి చెందిన డిగ్రీ చేసి స్వీపర్ గా పనిచేస్తున్న అంజి అని పేద వ్యక్తికి సైకిల్‌ను బహుమతిగా ఇచ్చి దాతృత్వం చాటుకున్నాడు. ఈ కుర్రాడు చేసిన మంచి పనికి ఎంతోమంది ప్రశంసిస్తున్నారు. సమాజంలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని ఏదో ఒకటి సహాయంగా పేదలకు ఇవ్వాలని, తనవంతుగా పేదలకు సహాయం చేస్తానని ఈ కుర్రాడు తెలిపాడు.



## నూతన అయ్యప్ప దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం


**రామారెడ్డి జనవరి 20 (ప్రజా జ్యోతి)** స్వామియే శరణం అయ్యప్ప ఆహ్వాన పత్రిక సదాశివ నగర్ లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయం ప్రారంభోత్సవానికి సోమవారం హైదరాబాదులో మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ సభ్యులు ఫిబ్రవరి 1 రెండో తేదీలో ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కోతి లింగారెడ్డి స్వామి, రాజు, స్వామి, గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమం లో మాదిగ యువకుల పాత్ర పెంచాలి


### - సన్నాహా ప్రదర్శన నిర్వహించిన ఎమ్మార్పీఎస్

### -లక్ష డప్పులు వెయ్యి గొంతులు విజయవంతం చేయాలి




**నాగరెడ్డి పేట్,జనవరి20(ప్రజాజ్యోతి):** లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమం లో మాదిగ యువకులు పాత్ర ఎక్కువగా ఉండేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కుంటోల్ల యాదయ్య,నాయకులు కంతి పద్మారావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి, ఆత్మకూర్ బాబురావు మండల అధ్యక్షులు తొంట సాయిలు అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల సన్నహ కళా ప్రదర్శనను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయము నుండి పెట్రోల్ పంపు మీదగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూలమాలలు వేసిఅంబేద్కర్ కు నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని దానికి తగిన ఏర్పాట్లు చేసుకొని తరలి రావాలని కోరారు. తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలు చైతన్యవంతం కావాలని సూచించారు. లక్షడప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒకరు భుజానికి ఒక డప్పు వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈపాటికి గ్రామాలలో సన్నాహా కార్యక్రమాలు నిర్వహించామని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దాసరి సాయిలు. ఎల్లమ్మలశ్రీను. మండల అధికార ప్రతినిధి లింగమ్మోళ్ల ఊషయ్య, రాజు పెంటయ్య, బాలుగల్ల సంజీవులు. జగ్గని సంజీవులు,చిందు కళాకారుడు ప్రవీణ్ ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అందజేత



**నాగరెడ్డి పేట్,జనవరి20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన బొల్లు నర్సింహా రెడ్డి గత పది రోజుల క్రితం మొబైల్ పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి ఆదివారం నాగిరెడ్డిపేట్ ఎస్సై మల్లారెడ్డి బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి జీవనోపాధి కల్పిస్తాం

### - ఏపీఎం మనోహర్

### - ప్రజా జ్యోతి పత్రికతో ముఖాముఖి

**తాడ్వాయి జనవరి 20 ప్రజా జ్యోతి** డ్వాక్రా గ్రూపు మహిళా సంఘాలకు ఆర్థికంగా ఎదగడానికి వివిధ రకాలైన జీవనోపాధి పథకాలు ఉన్నాయని తాడ్వాయి మండల సమైక్య ఏపీఎం మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ప్రజా జ్యోతి పత్రికతో మాట్లాడుతూ మండలంలోని 740 డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి వివిధ రకాలైన జీవనోపాదులు కల్పించడానికి పథకాలు ఉన్నాయని, తరచుగా ఇచ్చే రుణాలు,బ్యాంకు నుంచి ఇచ్చే రుణాలు, స్త్రీనిధి రుణాలు,గ్రామ సంఘాల రుణాలు, పొదుపుల నుంచి రుణాలు,ఆర్థికంగా మహిళలు ఎదగడానికి రుణాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో ముఖ్యంగా సబ్సిడీకి సంబంధించి రుణాలు ప్రధానమంత్రి స్కీం కింద 35% సబ్సిడీ తోటి మహిళా సంఘాల సభ్యులకు ఆహార ఉత్పతుల కింద తయారుచేసి అమ్మడానికి ఇంట్రెస్ట్ ఉన్నవారికి ఈ స్కీం కింద లోన్ కోసం అప్లై చేసుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి ఒరిజినల్ ఆధార్ కార్డు, ఫుడ్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు. పిండి గిర్నీలు ,కారం గిర్నీలు ,పాల ఉత్పత్తులు ,నెయ్యి ఉత్పత్తులు, ఆహారానికి సంబంధించిన ఉత్పత్తులు , బేకరీ ఐటమ్స్, కేకులు తయారుచేసి వాటికి, రకరకాల పచ్చళ్లకు లోన్స్ ఇస్తామని ,పెట్టే యూనిట్ ని బట్టి లోన్స్ ఇప్పిస్తామని తెలిపారు. మొబైల్ ఫిష్, సంచార చేపల విక్రయ కేంద్రం, ఒక చేపకు 200 రూపాయలు కాస్ట్ అయితే దానికి కట్ చేసి మసాలా వేసి అమ్మడం వల్ల రెండు వందల 50 నుంచి 350 వరకు లాభం వస్తుందని తెలిపారు. అట్లాంటి సంచార చేపల విక్రయాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నమని తెలిపారు. వీటికి కూడా యూనిట్ కు 10 లక్షల వరకు లోన్ వస్తుందని తెలిపారు. 60% సబ్సిడీ ఉంటుందని,ఇది కేవలం జిల్లాకు ఒకటే ఉందని తెలిపారు. ఎవరైనా ఇంట్రెస్ట్ ఉన్న వాళ్ళు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. ఇదే కాకుండా మహిళల లకు , గేదెలు ,ఆవులు, కిరాణా షాపులకు సంబంధించి, కుట్టుమిషన్లకు సంబంధించి, బట్టల షాపులకు సంబంధించి, లోన్లు ఇచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



# ఉద్యాన వనక్షేత్రంలో అగ్ని ప్రమాదం...



**నాగరెడ్డి పేట్,జనవరి20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ ఉద్యాన వనక్షేత్రంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రభుత్వ ఉద్యాన వన క్షేత్రం సుమారు 60 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ ఉద్యాన వనంలో మామిడి,జామ,ఉసిరి ,ఆపిల్ బేర్ పండ్ల తోటలు కలవు ఈ ఉద్యాన వనంలో సోమవారం ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగి మంటలు చెలరేగడంతో విషయం తెలుసుకున్న ఎస్సై మల్లారెడ్డి వెంటనే ఎల్లారెడ్డి ,మెదక్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఉద్యాన వనక్షేత్రంలో అగ్ని ప్రమాదం జరిగిన ఉద్యాన క్షేత్ర అధికారి అందుబాటులో లేడు. ఉద్యాన వనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టం ఎంత జరిగిందో వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రజావాణిలో 118 దరఖాస్తులు





**రామారెడ్డి జనవరి 20 ( ప్రజా జ్యోతి)** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణి లో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118 ) సమర్పించారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




**రామారెడ్డి జనవరి 20 (ప్రజా జ్యోతి)** కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 న గణతంత్ర వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించుటకు అధికారులకు కేటాయించిన విధులను సకాలంలో ఏర్పాటుచేయాలని అన్నారు. స్టేజి, అలంకరణ, ముఖ్య అతిథి సందేశం, మైకు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహారం, రాష్ట్ర స్థాయిలో సి.ఎం.క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సన్మానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం,తదితర కార్యక్రమాలు ఆయా అధికారులచే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్,జేసీబీ సీజ్



**నాగరెడ్డి పేట్,జనవరి20(ప్రజాజ్యోతి):** అనుమతి లేకుండా అసైన్ మెంట్ భూమిలోమొరం త్రవ్వకాలు నిర్వహిస్తున్న టిప్పర్, జేసీబీని సీజ్ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రావు సోమవారం తెలిపారు. నాగిరెడ్డి పేట్ మండలంలోని ఆత్మకూర్ గేట్ సమీపంలో అసైన్ మెంట్ భూమిలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని సమాచారం రావడంతో అక్కడికి చేరుకొని టిప్పర్లు,జేసీబీని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పట్టా భూమిలో అయినా ప్రభుత్వం ఇచ్చిన అసైన్ మెంట్ భూమిలో అయినా మొరం త్రవ్వకాలు జరపాలంటే సంబందిత రెవెన్యూ శాఖ నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## త్రిలింగ రామేశ్వరుని దర్శించుకున్న శివ మాలధారులు.



**నాగరెడ్డి పేట్,జనవరి20(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల అతి పురాతన మహిమాన్విత శైవ క్షేత్రమైన త్రిలింగ రామేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం శివదీక్ష మాలధారులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది శివ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయం శివదీక్ష పరుల కీర్తనలతో మారు మోగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను శివమాలదారులు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు శివదీక్ష స్వాములు పాల్గొన్నారు

## కుమ్మరి శాలివాహన కులాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




**రామారెడ్డి జనవరి 20 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు కుమ్మరి శాలివాహన కులాల కుటుంబాలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 148 ప్రకారం కుమ్మర శాలివాహన కులాల కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన బంక మట్టి ని చెరువుల నుండి ఎలాంటి రుసుము చెల్లించకుండా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఫ్యూయల్ ఉడ్ పెంచుకోవడం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, కాలుష్య నివారణలో భాగంగా మట్టి బాటిల్స్, కప్పు లు తయారు చేసుకోవడానికి ప్రోత్సాహం కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, అధికారులు పాల్గొన్నారు.